www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16
మంచిర్యాల
సోమవారం 28-8-2017

- తాజాగా ఎమ్మెల్యే దివాకర్‌రావుపై ఆరోపణలు
- ఆయన తండ్రి పేరిట రికార్డులోకి 57.04 ఎకరాలు
- జిల్లాలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు
- నిమ్మకు నీరెత్తినట్లుగా రెవెన్యూ అధికారులు

విచ్చలవిడి భూకబ్జాలకు మంచిర్యాల కేరాఫ్ అడ్రస్‌లా మారింది. తాజాగా ఎమ్మెల్యే దివాకర్‌రావుపైనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆయన తండ్రి పేరిట 324 సర్వేనంబర్‌లోని 57.04 ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కడం వివాదాస్పదమవుతున్నది. 2003లో చనిపోయిన నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 2012లో భూమి నమోదవడం ప్రకంపనలు సృష్టిస్తుండగా, ఎమ్మెల్యే సైతం అధికారులనే తప్పుపడుతున్న తీరు చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద జిల్లాలో పెద్దఎత్తున ప్రభుత్వభూములు అన్యాక్రాంతమవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది.

2లో (ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

మళ్లీ తెరపైకి.. భూకబ్జాలు!



నస్పూర్‌లో వివాదస్పదంగా మారిన భూమి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా మల్లేశ్

భూఅక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

- 324 సర్వే నెంబర్‌లోని 57.4 ఎకరాల భూమి సంగతి తేల్చాలి
- ఎమ్మెల్యే తండ్రి పేరిట ఎలా మారిందో విచారణ చేపట్టాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా మల్లేశ్ డిమాండ్

2లో

గుర్తింపు ఎన్నికలకు గులాబీ దళం

- 'సింగరేణి' సమర సన్నాహాల్లో టీఆర్ఎస్
- ప్రజాప్రతినిధులతో సమన్వయ కమిటీలు
- బెల్లంపల్లి, రామగుండం రీజియన్లకు ఇన్‌చార్జిలుగా బాల్కసుమన్, వివేకానంద్
- ఎమ్మెల్యేలకు ఏరియాలవారీగా బాధ్యతలు



బాల్క సుమన్



వివేకానంద్

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న అధికార టీఆర్ఎస్, అందరికన్నా ముందే రంగంలోకి దిగింది. పార్టీ అనుబంధ 'తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)' విజయమే లక్ష్యంగా గులాబీ దళాన్ని సిద్ధంచేసింది. ఈమేరకు ఆ యూనియన్ గౌరవాధ్యక్షురాలు, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆదివారం రాజధానిలోని తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించిన అనంతరం రీజియన్, ఏరియాలవారీగా ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

2లో (ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

కళకళలాడుతున్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్



ఆశాజనకంగా వర్షాలు

- ఎల్లంపల్లిలోకి వరద నీరు

16లో

మళ్లీ తెరపైకి భూకబ్జాలు!

● తాజాగా ఎమ్మెల్యే దివాకర్‌రావుపై ఆరోపణలు
● జిల్లాలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు
● నిమ్మకు నీరెత్తినట్లుగా రెవెన్యూ అధికారులు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

జిల్లాకేంద్రంలో వందలాది ఎకరాల ప్రభుత్వభూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల పైనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఎమ్మెల్యే తండ్రి నడిపెల్లి దివాకర్‌రావు తండ్రి లక్ష్మణ్‌రావు పేరిట సర్వే నంబర్ 324లోని 57.04 ఎకరాల భూమి వెబ్ రికార్డుల్లోకి ఎక్కింది. ఈ సర్వే నంబర్‌లో 117.04 ఎకరాల భూమి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నది. ఇందులోంచి 60 ఎకరాల భూమిని ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీకి గతంలో సర్కారు ఇచ్చింది. మిగిలిన 57.04 ఎకరాల భూమిలోంచి 10.25 ఎకరాలు తిరిగి ఏసీసీకి ఇవ్వగా, మిగతా 34 ఎకరాల భూమిని మాజీ సైనికులు, దళితులకు అసైన్డ్ చేశారు. ఈ కేటాయింపులు దశాబ్దాల క్రితమే జరిగాయి. ఇక లక్ష్మణ్‌రావు 2003లోనే చనిపోగా, 2012లో ఎవరి ప్రోద్బలంతో రికార్డుల్లోకి ఎక్కించారనేది ప్రశ్నార్థకంగా మారింది. తాజా ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించారు. దీంతో తనకెలాంటి సంబంధం లేదనీ, తప్పుగా నమోదు చేసిన రెవెన్యూ అధికారులపైనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

● జిల్లాలో విచ్చలవిడిగా భూఆక్రమణలు..

జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డూఅదుపూ లేకుండా పోతున్నది. పలు భూకబ్జాల వెనుక ప్రజాప్రతినిధులు ఉన్నారనే ఆరోపణలు మొదటి నుంచీ వస్తున్నాయి. వీరికి రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతుండడం, ప్రలోభాలకు తలొగ్గి రికార్డులను తారుమారుచేస్తుండడం పరిపాటిగా మారింది. మంచిర్యాలతో పాటు బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాల్లో ఈ తరహా భూఆక్రమణలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈమేరకు ఫిర్యాదులు అందుతున్నా, పత్రికలు కథనాలు ప్రచురిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. తాజాగా మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుపై వచ్చిన ఆరోపణలను ఖండించిన ఆయన, రెవెన్యూ రికార్డుల్లో మార్పుచేర్పులు ఎవరుచేశారో తనకు తెలియదనీ, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరడం విశేషం. తాజా ఘటన నేపథ్యంలోనైనా ఉన్నతాధికారులు కళ్లు తెరిచి, విచారణ జరిపించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

● చర్యలకు వెనుకాడుతున్న అధికారులు

మంచిర్యాల కేంద్రంగా జిల్లా ఏర్పాటుతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు, స్వాహా చేస్తున్నారు. వీరికి రెవెన్యూ అధికారులు యథాశక్తి సహకరిస్తున్నారనే విమర్శలున్నాయి. పెద్ద మొత్తంలో దండుకుంటూ రికార్డుల్లో మార్పులు చేస్తున్నారనే ఆరోపణలకు ఇలాంటి ఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాగా, వారిపై చర్యలకు రెవెన్యూ అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటే తమ పాత్ర ఎక్కడ బయటపడుతుందోనని కేవలం నోటీసులతో సరిపుచ్చుతున్నట్లు తెలుస్తున్నది. వీరి నిర్వాకం వల్ల ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు జిల్లాకేంద్రంలో స్థలం దొరకని పరిస్థితి ఉంది.

● వందలాది ఎకరాలు అన్యాక్రాంతం..

మంచిర్యాల పట్టణం, దాని శివారులో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. మంచిర్యాలలోని 64 సర్వే నంబర్‌లో 18 ఎకరాలు, 324 సర్వే నంబర్‌లో 10 ఎకరాలు, 72 సర్వే నంబర్‌లో 10 ఎకరాలు, భూదాన్ భూముల్లో 10 ఎకరాలు, నస్పూర్‌లోని 42 సర్వే నంబర్‌లో 4 ఎకరాలు, 125 సర్వే నంబర్‌లో 4 ఎకరాలు, సర్వే నంబర్ 22లో 2.7 ఎకరాలు, మంచిర్యాలలోని రాముని చెరువుకు సంబంధించిన సర్వే నంబర్ 406లో 10 ఎకరాలు, సర్వే నంబర్ 102లో 40 ఎకరాల వరకు కబ్జాపాలైనట్లు అధికారులే గుర్తించారు. ఈ భూముల్లో నిర్మాణాలు వెలుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆయా భూకబ్జాల్లో ప్రజాప్రతినిధుల పాత్రపై ముఖ్యమంత్రి కేసీఆర్ దాకా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణ ప్రారంభమైందనే వార్తలు వచ్చినా ఇప్పటివరకూ అడుగుముందుకు పడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. తాజా ఘటన నేపథ్యంలోనైనా కలెక్టర్ స్పందించి, సమగ్ర విచారణకు ఆదేశించాలనీ, అక్రమార్కుల చెర నుంచి ప్రభుత్వ భూములను విడిపించాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





ఎమ్మెల్యే తండ్రి లక్ష్మణ్‌రావు కోసం ఉపయోగించిన ఆధార్‌కార్డు, పహానీలో లక్ష్మణ్‌రావు పేరు మీద ఉన్న భూమి

భూఅక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

● సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా మల్లేశ్ డిమాండ్

మంచిర్యాల క్రైం: మంచిర్యాల శివారు 324 సర్వే నెంబర్‌లోని 57.4 ఎకరాల భూమి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తండ్రి నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా నమోదైందనీ, దీనిపై విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఆయన తండ్రి పేరు మీద నమోదు కావడంలో వాస్తవం లేదన్నారు. ఎమ్మెల్యే కావాలనే రెవెన్యూ అధికారులపై నెపం నెట్టుతున్నాడని ఆరోపించారు. రికార్డుల్లో నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద ఆధార్ నెంబర్‌తో సహా నమోదవడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని మల్లేశ్ డిమాండ్ చేశారు. భూదాన్, చెరువు శిఖం భూములను చెరవిడించి, అర్హులైన పేదలకు పంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలవేణ శంకర్, మండల కార్యధర్శి జోగుల మల్లయ్య, నాయకులు మేకల దాసు, దేవి పోశన్న, కుర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు ఎన్నికలకు గులాబీ దళం

మంచిర్యాల-ఆంధ్రజ్యోతి: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న అధికారపార్టీ టీఆర్ఎస్, సమర సన్నాహాల్లో మునిగితేలుతున్నది. కోల్‌బెల్ట్ పరిధిలోకి వచ్చే 16 అసెంబ్లీ, ఐదు లోక్‌సభ స్థానాలపై ఈ ఎన్నికల ప్రభావం పడనున్నందున టీబీజీకేఎస్ విజయమే లక్ష్యంగారీజియన్, ఏరియాలవారీగా ఇన్‌చార్జిలకు బాధ్యతలు అప్పగించింది.

● కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులతో కవిత భేటీ..

ప్రస్తుత గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆదివారం కోల్‌బెల్ట్ పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీబీజీకేఎస్ నాయకులతో హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో భేటీ అయ్యారు. ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలపై కసరత్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు వారి అభిప్రాయాలు వెల్లడించగా, ఎలాగైనా సరే గెలిచి తీరాలని నాయకులకు కవిత దిశానిర్దేశం చేశారు. అందరి కంటే ముందుగానే పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు బాల్కసుమన్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, దయాకర్, గెడెం నగేష్, సీతారాంనాయక్, ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ జీ వివేకానంద్‌తో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, పోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జలగం వెంకట్రావ్, కోనేరు కోనప్ప, పుట్ట మధు, ఎమ్మెల్సీలు సుధాకర్‌రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు, పురాణం సతీష్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బీ వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య, ఉపాధ్యక్షుడు కనకరాజు, మిర్యాల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● ఇన్‌చార్జిలుగా బాల్క సుమన్, వివేక్..

ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల్లో గెలుపొందాలని తేల్చిచెప్పిన కవిత, శ్రేణుల సమన్వయం, ప్రచార బాధ్యతలను రీజియన్, ఏరియాల వారీగా ఆయా నాయకులకు అప్పగించారు. జిల్లా పరిధిలో బెల్లంపల్లి రీజియన్ ఇన్‌చార్జిగా బాల్క సుమన్‌ను, రామగుండం రీజియన్ ఇన్‌చార్జిగా జీ వివేకానంద్‌ను నియమించారు. ఏరియా వారీగా చూస్తే ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మందమర్రికి, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బెల్లంపల్లికి, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు శ్రీరాంపూర్ ఏరియాకు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారు. వీరిని ఎంపీలు పర్యవేక్షిస్తారు. ప్రతి ఏరియాకు తొమ్మిది మందితో కూడిన సమన్వయ కమిటీని మూడురోజుల్లో ఏర్పాటుచేయనుండగా, ఆమేరకు నాయకులు కసరత్తు ప్రారంభించారు.

భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం జరుపుకోవాలి

● హిందూ ఉత్సవ సమితి నాయకుల విజ్ఞప్తి
● వచ్చేనెల 5న శోభయాత్ర నిర్వహించనున్నట్లు వెల్లడి



మాట్లాడుతున్న హిందూ ఉత్సవ సమితి నాయకులు

మంచిర్యాల టౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నాయకులు కోరారు. ఆదివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే నెల 5న గణపతి నిమజ్జన శోభయాత్ర ఉంటుందని వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద భజనలు, గోపూజలు చేయడంతో పాటు దేశ సంరక్షణలో అమరులవుతున్న సైనికులకు దీపాలు వెలిగించి వందన సమర్పించాలని సూచించారు. మండపాల వద్ద మొక్కలను నాటాలని, అవసరమైన మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు రజనీష్‌జైన్, గోలిరాము, కుమార్ యాదవ్, సురేష్‌బల్దువా, లింగంపల్లి విజయ్‌కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న విద్యార్థులు

జైనూర్: జైనూర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటించి 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వగా వారు ప్రస్తుతం కోలుకుంటున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు దుకాణం నుంచి తీసుకోవచ్చిన వస్తువులతో వండిన భోజనం వికటించిందా, కలుషిత నీటిని తాగారా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాల వెనుక గుట్టపై నిర్మించిన నీటి ట్యాంకులో నుంచి సరఫరా అవుతున్న నీటిని తాగామని విద్యార్థులు అంటున్నారు. మధ్యాహ్న భోజనం వికటించిదన్న సమాచారాన్ని అందుకున్న మండల వాసులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలి వచ్చారు. మధ్యాహ్న భోజనం వికటించిన ఉదాంతంలో జంగామ్, పొలాసా, జైనూర్, సిర్పూర్(యు) మండలంలోని రాఘాపూర్ తదితర గ్రామాల విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారు. దీంతో జైనూర్ ఆసుపత్రి కిక్కిరిసి పోవడంతో వైద్యం అందించేందుకు డాక్టర్లు నానా తంటాలు పడ్డారు. అయినప్పటికీ ఎంపీపీ కొడప విమల


వైద్యులతో మాట్లాడుతున్న అధికారులు

ప్రకాశ్, జడ్పీటీసీ ఆసరాలయ్యూబ్ ఖాన్, తహసీల్దార్ శంకర్‌గౌడ్, ఏఎస్ఐ రాంధన్, సర్పంచ్ మెస్రం లక్ష్మణ్ ఆసుపత్రికి వచ్చి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖ ఆధేశాల మేరకు సిర్పూర్(టి)మండల విద్యాధికారి అడె ప్రకాశ్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులకు వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పరిస్థితి మెరుగుపడటంతో మండల వాసులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

● దుకాణం తనిఖీ

స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటిం చిన సంఘటనలో పాఠశాలలోని వంట నిర్వాహకులు పప్పు, నూనె, మిర్చీ పౌడర్ కొనుగోలు చేసిన ముండే గణేష్ కిరాణ షాపును ఏఎస్ఐ రాంధన్ అదివారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మిర్చీ పౌడర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, వంట నూనెలను వంట నిర్వాహకులు తీసుకున్నారని ఏఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా అట్టి వస్తువులను సీజ్ చేసి పంచనామ నిర్వహించినట్లు తెలిపారు. వస్తువులను పరీక్ష నిమిత్తం ఫుడ్ ఇన్సపెక్టర్‌కు పంపించామన్నారు. ఆ వస్తువులు కల్తీగా తేలితే దుకాణం యజమానిపై చర్యలు తీసుకుంటామన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

● 8 మందిపై కేసు


పట్టుబడిన నిందితులతో పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది

నెన్నెల: మండలంలోని కోనంపేట, పెద్ద లంబడితండా గ్రామాల్లోని గుడుంబా తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాలపై ఆదివారం పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నెన్నెల ఎస్సై బి. చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాటు సార తరలించడానికి ఉపయోగిస్తున్న బైక్‌తో పాటు 50 లీటర్ల గుండుబా స్వాదీనం చేసుకుని ఆయా గ్రామాలకు చెందిన 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. నాటు సార కలిగి ఉన్న కోనంపేటకు చెందిన జయమ్మ, ఈసమ్మ, రాజారాం, చికటక్క, లంబడితండాకు చెందిన భాస్కర్, విమలాబాయి, శ్రీను, నెన్నెలకు చెందిన ఇందారపు కిష్టయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నాటు సార తయారీని ఉపేక్షించేది లేదని ఇకపైన వరుస దాడులు నిర్వహిస్తామని అధికారులు హెచ్చరించారు. దాడుల్లో చెన్నూరు ఎక్సైజ్ ఎస్సై కిశోర్, ఇరు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మెట్లపై నుంచి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

చెన్నూర్/మంచిర్యాల క్రైం: చెన్నూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం సాయంత్రం మెట్లపై నుంచి జారిపడి విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. కాసిపేట మండలం దేవాపూర్‌కు చెందిన ఆకాంక్ష పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నది.

సాయంత్రం స్టడీ అవర్స్ ముగిశాక, తోటివిద్యార్థులతో కలిసి మెట్లు దిగుతుండగా, కాలు బెణికి కింద పడిపోయింది. దీంతో ఆమె తల, కాళ్లకు తీవ్రగాయాలు కాగా, విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ స్వరూపారాణి 108లో చెన్నూర్ తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం, మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి పంపగా, చికిత్స పొందుతున్నది. ఆకాంక్షను విప్ నల్లాల ఓదెలు పరామర్శించి, మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.


చికిత్స పొందుతున్న ఆకాంక్ష

ఏటీఎం చోరీకి విఫలయత్నం

● ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు


ఏటీఎంను పరిశీలిస్తున్న ఎస్సై అశోక్

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం ఏసీసీ సమీపంలో ఇటాచీ ఏటీఎం చోరీకి విఫలయత్నం చేశారు. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఏటీఎంను పగలగొట్టి దొంగలించేందుకు ప్రయత్నించారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ముగ్గురు అనుమానితులను పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలాన్ని రూరల్, మంచిర్యాల ఇన్‌చార్జి సీఐ ప్రమోద్‌కుమార్ పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆకుల అశోక్ తెలిపారు. ఏటీఎంలో ఎలాంటి నగదు అపహరణ జరగలేదని తెలిపారు.

'అటవీ జంతువులకు హాని కలిగించొద్దు'

దహెగాం : అటవీ జంతువులకు ఎలాంటి హాని కలిగించవద్దని రెబ్బెన రేంజ్ అధికారి రాజేంద్రప్రసాద్ కోరారు. దహెగాం మండలంలోని ఖర్జీ అటవీ ప్రాంతంలో పులి దాడిలో ఆవు మృతి చెందగా ఆదివారం పులల సంరక్షణాధికారితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు. ఖర్జీ గ్రామంలోని ఎల్కారి సంజీవ్‌కుమార్‌కు చెందిన ఆవు, పులి దాడిలో మృతి చెందిందని అటవీ శాఖ తరపున బాధితుడికి నష్ట పరిహారం ఇప్పిస్తామని తెలిపారు. అటవీ జంతువులతో ఎవరికి నష్టం జరిగినా పరిహారం ఇప్పిస్తామని పులితో పాటు ఏ అటవీ జంతువుకు కూడా హాని కలిగించవద్దని అన్నారు. పులుల గుర్తింపు కోసం ఖర్జీ అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పులుల సంరక్షణాధికారి, బీట్ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.


పులి దాడిలో మృతి చెందిన ఆవును పరిశీలిస్తున్న అటవీ శాఖాధికారులు

రిజర్వు ఫారెస్టు నెపంతో పత్తిపంట ధ్వంసం

● న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకోలు


ధ్వంసం చేసిన పంటను చూపిస్తున్న బాధిత రైతు

నెన్నెల: నందులపల్లి గ్రామ మహిళా రైతు ఇందూరు ఎంకమ్మకు చెందిన 3 ఎకరాల పత్తి పంటను అటవీశాఖ సిబ్బంది ఆదివారం ధ్వంసం చేశారు. రిజర్వు ఫారెస్టులో పంట వేశారనే నెపంతో పూత, కాత దశలో ఉన్న చెట్లను పీకేశారు. గ్రామ శివారులోని సర్వే నంబరు 672లో తన పేరిట ప్రభుత్వం అసైన్డ్ చేసిన 3 ఎకరాల భూమి ఉందని ఎంకమ్మ తెలిపింది. భూమికి సంబందించిన అన్ని ధ్రువపత్రాలతో పాటు పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉందన్నారు. దాదాపు రూ. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి పంటవేశామని, మరో నెల రోజుల్లో దిగుబడి వస్తుందనగా అధికారులు పంటను నాశనం చేశారని వాపోయింది. ప్రభుత్వ భూమిలోనే తాము పంట వేసుకున్నామని మొర పెట్టుకున్నప్పటికి వినకుండా పంట ధ్వంసం చేశారని వివరించింది. తనకు న్యాయం చేయాలని అధికారులను ఎంకమ్మ వేడుకుంటోంది.

రైలు ఢీకొని యువకుడి మృతి


నరేష్‌గౌడ్ మృతదేహం

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం ఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో అశోక్ రోడ్‌కు చెందిన నరేష్‌గౌడ్(30)మృతి చెందినట్లు రైల్వే ఎస్సై జితెందర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం భీమిని మండలానికి చెందిన నరేష్ కొంత కాలంగా మంచిర్యాల పట్టణంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో క్షతగాత్రున్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రిలో అధిక రక్తస్రావంతో నరేష్‌గౌడ్ మృతి చెందాడు. మృతునికి భార్య సరితారాణి, కుమారుడు హర్షిత్, కుమార్తె వర్షిత ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

బెజ్జూరు : బెజ్జూరు మండలంలోని బారెగూడ గ్రామంలో ఆదివారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన బోర్కుటే మల్లయ్య ఎద్దు పంట చేనులో మేతకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని, ఎద్దు విలువ రూ.30 వేలు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు.


మృతి చెందిన ఎద్దు

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య


దోని లక్ష్మణ్ మృతదేహం

చింతలమానెపల్లి: మండలంలోని డబ్బా గ్రామపంచాయతీ బోధంపల్లి గ్రామానికి చెందిన దోని లక్ష్మణ్(32) ఆదివారం కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చింతలమానెపల్లి ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. భార్య పుట్టింటికి వెళ్లి పదిహేను రోజుల తర్వాత శనివారం ఇంటికి వచ్చిందన్నారు. లక్ష్మణ్ మద్యం సేవించి భార్యతో గొడవకు దిగాడు.

ఆదివారం సైతం భార్యతో గొడవ పడ్డాడని తెలిపారు. అనంతరం తాను చనిపోతానని భార్యతో చెప్పి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు.

జీపీ ఉద్యోగుల సంఘం ఎన్నికలు..

లక్సెట్టిపేట: తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఎన్నికలను లక్సెట్టిపేటలో ఆదివారం నిర్వహించారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు బాణవత్ శంకర్, ప్రధానకార్య దర్శులు జాడి రాజేశ్వర్, శాతరాజు మురళిల ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజక వర్గంతో పాటు మూడు మండలా లకు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. మంచిర్యాల నియోజక వర్గం అధ్యక్షులుగా కట్టకోల బాపన్న, ఉపాధ్యక్షు లుగా నర్సింగోజి శివమూర్తి ఎన్నికయ్యారు. హాజీపూర్ మండల అధ్యక్షులుగా వెంకటాచారి, ఉపాధ్యక్షులుగా ప్రేమ్ సాగర్, దండేపల్లి మండల అధ్యక్షులుగా గొల్లపల్లి శ్రీనివాస్, జన్నారం మండల అధ్యక్షుడిగా బైరి లచ్చన్న, ఉపాధ్యక్షు లుగా కట్టుకోల బాపన్న ఎన్నికయ్యారు.

'మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న లక్షెట్టిపేట సీఐ ప్రతాప్

జన్నారం: ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలని లక్షెట్టిపేట సీఐ ప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణం కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్‌గౌడ్ ఉన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని గుడిపేట గ్రామంలో ఆదివారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీపతి బాపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొమ్మటి లచ్చన్న, గ్రామ కారోబార్ చారి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సాహితి సంక్షరణ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

మంచిర్యాల క్రైం: మంచిర్యాల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గొళ్లపల్లి రాంకిషన్ రచించిన నాగీత ప్రస్తానం రాసిన గేయాలపై ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిద్వారానే సాహిత్యం అబ్బిందన్నారు. ఎంతో కథలు, పురాణాలు,గేయాలు నేర్చుకోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు దాసరి, శ్రీనాథ్, అల్లారి శ్రీనివాస్, రంగాచారి, సుజాత, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ నిరసనకు తపస్ పూర్తి మద్దతు

● జిల్లా ప్రధాన కార్యదర్శి బండ రమేష్

మంచిర్యాల క్రైం: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న చేపట్టే నిరసన కార్యక్రమాలకు తపస్ పూర్తి మద్దతు తెలుపుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బండ రమేష్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన అత్యవసర సమయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సీపీఎస్ రద్దయ్యేంత వరకు పోరాటం చేస్తుం దన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు తమ మద్దతిని ప్రకటించి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూమన్న పాల్గొన్నారు.

'వీర జవానులను ప్రభుత్వం ఆదుకోవాలి'



ఉగ్రదాడులపై నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

మంచిర్యాల క్రైం: భారత వీర జవానులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద అమర జవానులకు ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఊట్నూరి శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, చిప్పకుర్తి మల్లేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'భూకబ్జాలపై రెవెన్యూ అధికారులు వివరణ ఇవ్వాలి'

మంచిర్యాల రూరల్: మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న భూ కబ్జాలపై రెవెన్యూ అధికారులు వివరణ ఇవ్వాలని హాజీపూర్ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల కబ్జాల్లో టీఆర్‌ఎస్ పార్టీ నాయకుల హస్తం ఉందని వారు ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేకు సంబంధించి ప్రభుత్వ భూమి ఏ విధంగా వచ్చిందో జిల్లా కలెక్టర్, ఆర్డీవో పూర్తి వివరాలను ప్రజలకు తెలపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ముల్కల్లలో జరుగుతున్న ఇసుక మాఫియాలో టీఆర్‌ఎస్ నాయకుల హస్తం ఉందని వారు ఆరోపించారు. భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావుపై ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఆరోపణలు మాని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ సుంకి సత్యం, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు తోట రవి, నాయకులు బేర ప్రభాకర్, కుమార్‌యాదవ్, సల్లూరి చంద్రయ్య, రావుల లక్ష్మణబాపు, శ్రీశైలం గౌడ్, కుటుంబరావు, కనక రాజు, బొడ్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హాజీపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇళ్ల స్థలాలకు పట్టాలు

● మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమ్‌సాగర్‌రావు

నస్పూర్: సింగరేణి ఖాళీ స్థలాల్లో ఏళ్ల తరబడి ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు, కార్మికేతరులు, వ్యాపారస్తులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి నివాస స్థలాలకు పట్టాలను ఇప్పించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. నస్పూర్ మండలం సీసీసీలోని గాంధీనగర్, లక్ష్మినగర్, ప్రశాంత్‌నగర్, ఆర్‌కే-5 కాలనీల్లో ఆదివారం గడప గడపకు పీఎస్‌ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది కార్మికుల పిల్లలు, కార్మికేతరులు సింగరేణి కార్మికుల మీద ఆధారపడి దశాబ్దాలుగా నివసిస్తున్నారన్నారు. సింగరేణి యాజమాన్యం ఇతర డివి జన్లలో పట్టాలు ఇచ్చినప్పటికీ శ్రీరాంపూర్ డివిజన్ ఇవ్వలే దన్నారు. సమావేశంలో ప్రేమ్‌సాగర్‌రావు సతీమణి సురేఖ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమాలాకర్‌రావు, నాయకులు సయ్యద్ ఖాసీం, బాపురావు, కొండ్ర లింగయ్య ఉన్నారు.

రేపటి నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం గ్రామసభలు

దండేపల్లి: ఎస్సీ కార్పొరేషన్ 2017-18 సంవత్సరానికి అందిస్తున్న రుణాల కోసం ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు దండేపల్లి మండలంలోన్ని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శ్రీనివాస్ వెల్లడించారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం గ్రామసభలో అర్హత గల వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 29న దండేపల్లి మండలం నంబాల, గూడెం, కన్నెపల్లి, చింతపల్లి, కోర్విచెల్మగ్రామాల్లో లక్సెట్టిపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊత్కూర్ శాఖ, 30న మేదరిపేట, నాగసముద్రం, తాళ్లపేట గ్రామాల్లో మ్యాదరిపేట ఆంధ్రా బ్యాంకు శాఖ, 30న ముత్యంపేట, రెబ్బనపల్లి, నెల్కివెంకటాపూర్ గ్రామాల్లో ముత్యంపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ, 31న గుడిరేవు, లింగాపూర్, మామిడిపల్లి, పెద్దపేట, లక్ష్మీకాంతపూర్, ధర్మరావుపేట, ద్వారక, కాసిపేట, వెల్గనూర్, నర్సాపూర్, దండేపల్లి గ్రామాల్లో దండేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ అధికారుల సమక్షంలో ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరుకావాలన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

మంచిర్యాల క్రైం: పాత మంచిర్యాల చెందిన బర్ల బుచ్చన్నకు మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు బాధిత కుటుంబానికి ఆదివారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయగా 15 గొర్రెలు మృతి చెందాయి. బాధితులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిం దన్నారు. బాధిత కుటుంబాన్ని కలెక్టర్ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంట రమేష్, శ్రీనివాస్, రజిత, ఆవుల రాజన్న, అన్నం మల్లయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట మండలం కేంద్రంతో పాటు వివిద గ్రామాలలోని బాదిత కుటుంబాలకు ఆసరాగా నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పట్టణంలోని మహాలక్ష్మివాడకు చెందిన కొండ శ్రీనివాస్‌గౌడ్, మండలంలోని ఊత్కూర్ గ్రామం సత్యసాయినగర్ కాలనీకి చెందిన ఖలీల్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలకు చెరో 5వేలు, మండలంలోని మోదెల గ్రామానికి చెందిన సాగల భూమయ్య కిడ్నీవ్యాదితో మరణించగా ఆయన కుటుంబానికి, ఊత్కూర్‌కు చెందిన చిట్యాల భూమయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబాలకు చెరో 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక మండపాల్లో గణనాథునికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముల్కల్లలోని శివ పార్వతి మండపం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల కమిటీల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జన్నారం మండలంలో..

జన్నారం: మండల కేంద్రంలోని వైశ్య వినాయక మండలి ఆధ్వర్యంలో గణనాథునికి హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



జన్నారంలో హోమంలో పాల్గొన్న భక్తులు

నస్పూర్ మండలంలో..

నస్పూర్: నస్పూర్ మండలంలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండళ్ళ వద్ద ఆదివారం ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నస్పూర్ కాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ అద్యక్షుడు రాజేశ్వర్‌రావు తెలిపారు. నస్పూర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో టీబీజీకేఎస్ నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, లెక్కల విజయ్, నెల్కి మల్లేష్ పూజలు నిర్వహించారు.

సీసీసీ కార్నర్ సమీపంలోని శ్రీలక్ష్మి గణపతి మండలం వద్ద అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి, గోపాల్, గోపతి తిరుపతి, రెంక రవి, క్యాతం రాజేశ్, బేర సత్యం, నాగిరెడ్డి రాజిరెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

చెన్నూర్	9951248673	మందమర్రి	9573068665
జైపూర్	9490325699	రామకృష్ణాపూర్	9959770210
భీమారం	9963569294	మందమర్రి రూరల్	9849675398
కోటపల్లి	9493433788		

ఘాట్ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

చెన్నూర్: పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఆదివారం గ్రామ పంచాయతీ నిధులతో ఘట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. గణేష్ నిమజ్జనం, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చెరువు వద్ద ఘాట్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ క్రిష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో టీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయిని సతీష్‌రాజ్, మాజీ ఎంపీపీ మల్లెల దామోదర్‌రెడ్డి, నాయకులు బాపురెడ్డి, రాజబాబు, బాపు, సద్ది శ్రీనివాస్, మల్లయ్య, రమేష్, గోపి, మహిళ నాయకురాళ్లు వనిజ, ఉమా, సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

రోటరి క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ప్రారంభం

భీమారం: భీమారం మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30మంది ఎంపిక చేసిన యువతులకు కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ యువతులకు శిక్షణ నిమిత్తం ఒక ట్రైనర్‌ను కూడా నియమించారు. శిక్షణ పూర్తయిన తరువాత ప్రతి యువతికి ఒక కుట్టుమిషన్ అందజేయనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ అబ్రహాం, మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ సౌమ్య శ్రీనివాస్, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

30న గ్రామ సభల ఏర్పాటు

భీమారం: భీమారం మండలంలో ఈ నెల 30న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి ఎస్సీ కార్పోరేషన్ రుణాల లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 30న ఉదయం 9గంటలకు కొత్తపెల్లి, 10గంటలకు మద్దికల్, 11గంటలకు ఆరెపల్లి, 12గంటలకు పోలంపల్లి, మధ్యాహ్న 1గంటలకు బూరుగుపల్లి, చివరగా 3గంటలకు భీమారం గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను సత్వరమే ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి గ్రామ సభలకు హాజరు కావాలని ఆయన కోరారు.

'మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి'

మందమర్రి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పురుశాధిక్య సమాజానికి దీటుగా ప్రతీ పనిలో విజయం సాధించాలని సింగరేణి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల నిర్వాహకులు ముకేష్ ఉపాధ్యాయ, కుందన్‌మాల్ ఉపాధ్యాయ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సాయిమిత్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన డిగ్రీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే పార్టీకి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య వికాసంతో పాటు సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలన్నారు. కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేశారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

వచ్చేది ఎపుడో.. హాజరయ్యేది ఎవరో...

● విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కుందారం ఆసుపత్రి సిబ్బంది

● ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు



కుందారం ఆసుపత్రిలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

జైపూర్: మండల పరిధి కుందారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆసుపత్రి పరిధి గ్రామాల వారు ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసముంటున్న వైద్యులు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే వరకు వస్తరో.. రారో తెలియని పరిస్థితితో రోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందని కుందారం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బంది ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఒక్కరొక్కరుగా చేరుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నట్లే తప్పా అవసరానికి ఉపయోగపడని తీరుతో స్థానికులు, పరిసర గ్రామాల వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యులు కన్పించకపోవడంతో వెనుదిరుగాల్సి వస్తోందని, గ్రామానికి చెందిన మహిళ తేలు కాటుతో ఆసుపత్రికి వచ్చి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మంచిర్యాల జిల్లా కేంద్రానికి తరలివెల్లినట్లు తెలిపారు. స్థానికంగా ఉండకపోయినా పర్వాలేదనుకుంటే సకాలంలో హాజరు కాకపోవడం రోగులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది.

వైద్యులు సకాలంలో రాకపోవడంతో సిబ్బంది సైతం సమయపాలన పాటించకపోవడంతో బాధాకరమని వారు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించాలని విధులను నిర్లక్ష్యం చేస్తున్న వారి పట్ల తగు విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'కారోబార్‌లకు కనీస వేతన చట్టం అమలు చేయాలి'

కాసిపేట: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్‌లకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కారోబార్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాజేశ్వర్ జిల్లా నాయకుడు మురళి అన్నారు. గ్రామ పంచాయతీలోని క్షేత్ర స్థాయిలో పనిచేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్న కారోబార్‌లకు కనీస వేతనం ఇవ్వాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించి సకాలంలో వేతనాలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పంచాయతీల్లో కొంత కాలంగా పని చేస్తున్న అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని వారు కోరారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా లెక్కల శశిధర్, ఉపాధ్యక్షుడిగా గుండ గణేష్, కార్యదర్శిగా శంకర్‌లను ఎన్నుకున్నారు. కారోబార్‌ల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం విదానానికి వ్యతిరేకంగా నిరసన

● పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి టౌన్: కుటుంబాలను విధ్వంసం చేసే మద్యం విధానాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని కోరుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఐఎఫ్‌టీయూ కార్యాలయం నుంచి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం నూతన మద్యం విధానం ప్రవేశపెట్టడం ద్వారా జనావాసాలు గల ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. మద్యం ద్వారా రాష్ట్రంలో అనేక వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జనావాసాల ప్రాంతాల నుంచి, రహదారుల వెంట ఏర్పాటు చేసే వైన్ షాపులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా మద్యం వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు మంగ, రాజేశ్వరి, సరళ, పాపరావు, జీ మల్లేష్, లక్ష్మి, శకుంతల, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే క్రమశిక్షణ, ఆరోగ్యం

● మందమర్రి సీఐ రాంచందర్‌రావు

మందమర్రి: క్రీడలతో క్రమశిక్షణ, ఆరోగ్యం శారీరక దారుఢ్యం లభించడంతో పాటు స్నేహ భావం పెరుగుతుందని మందమర్రి సీఐ రాంచందర్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రాణహిత కాలనీలో శ్రీశ్రీ సిద్ధివినాయక గణేశ్ మండలి, టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండప నిర్వాహకులు అటు అధ్యాత్మిక దైవ కార్యక్రమం నిర్వహిస్తూనే మరో వైపు కాలనీల్లో క్రీడలు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల నుంచి మంచి స్పందన ఉంటుందన్నారు. క్రీడాకారులకు తాము చేయూతనిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లాల శ్రావణ్, టీఆర్ఎస్, టీఆర్ఎస్‌వీ నాయకులు బట్టు రాజ్‌కుమార్, తోట సురేందర్, అనిల్, సాంబయ్య, కబడ్డీ క్రీడాకారుడు బీ మాదవరెడ్డిలు పాల్గొన్నారు. కాగా ఈ పోటీలకు 20 జట్లకు పైగా పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ

'ప్రతి ఇంటిలో మొక్కను నాటాలి'

కోటపల్లి: ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలని సర్వాయిపేట సర్పంచ్ దుర్గం మహేష్ అన్నారు. ఆదివారం గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. అలంకరణ మొక్కలు, పూలు, పండ్ల మొక్కలు నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేసిన ఆయన మొక్కల సంరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటడమే కాదని దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

'కాంగ్రెస్ బలోపేతానికి కమిటీలు'

బెల్లంపల్లి టౌన్: జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ అనుబంధ సంఘాలకు నూతన కమిటీ నియమిస్తున్నట్లు కార్యదర్శి సూరిబాబు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమిని, కన్నెపల్లి మండలాల నూతన అధ్యక్షులు మల్లేష్, లచ్చన్నలకు నియామకపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ పదవులు పొందిన నాయకులు ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్, శ్రీనివాస్, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్వర్‌ఖాన్, మల్లారపు చినరాజం, జావెద్‌ఖాన్, నాయకులు శంకర్ యాదవ్, యాదగిరి, మహేష్, చక్రపాని, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

మందమర్రి: మందమర్రి ఏరియాలోని సింగరేణి పాఠశాల ఆవరణంలో గల యోగా కేంద్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు ఉచిత యోగా శిక్షణను ఇవ్వనున్నట్లు యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. మాజీ జీఎం మల్లీఖార్జున్‌రావు దంపతులు ఈ శిక్షణ ఇవ్వనున్నారని తెలిపింది. మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని పేర్కొంది. ఈ శిక్షణను కార్మిక, కార్మికేతర కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్నేహనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అభివృద్ధికి నోచుకోని నేతకాని కార్మికులు

● రాష్ట్ర హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత



భట్వాన్‌పల్లి గ్రామంలో జెండా ఆవిష్కరిస్తున్న హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో నేతకాని కులస్థులు అభివృద్ధికి నోచుకోవడంలేదని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టేందుకు సంక్షేమ పథకాలు అందేలా చూసేందుకు ప్రతి ఒక్క నేతకాని కులస్థుడు సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత పిలుపునిచ్చారు. ఆదివారం బెల్లంపల్లి మండలం భట్వాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ నేతకాని ఇన్‌కర్ మహార్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మంది నేతకాని కులస్థులు జీవిస్తున్నారని వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు అంటే మాల, మాదిగలు కాదని అట్టడుగు పేదరికంతో జీవనం సాగిస్తూ నేటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా జీవిస్తున్న నేతకాని కార్మికులు సైతం దళితులే అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, జిల్లాల్లో దాదాపు 8లక్షల మంది అడవి ప్రాంతాల్లో గిరిజనులతో కలిసి కడుపేదరిక జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు పాలించిన పాలకులు నేతకాని కులస్థుల సంక్షేమం కోసం కృషి చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేతకాని ఇన్‌కర్ మహార్ కులానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పేదరిక జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. తెలంగాణలోని ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టం అమలవుతున్న ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నప్పటికీ ఇదే ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతుండగా ఎస్సీలైన నేతకానిలకు ఎలాంటి పథకాలు అందక పేదరికంలో ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నేతకాని మహార్ కులస్థులను ఐక్యం చేసి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి బహిరంగ సభ నిర్వహించి సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు జాడి బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రాజం, మండల అధ్యక్షుడు హరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్, ఆసిఫాబాద్, నిర్మల్, భద్రాద్రి, జనగాం, పెద్దపల్లి, ఆదిలాబాద్, జిల్లాల సంఘం అధ్యక్షుడు రవీందర్, దుర్గం కుమార్, రాంబాబు, విశ్వనాథ్, గంగన్న, శ్రీనివాస్, బెల్లంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నేతకాని కులస్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

● బీజేపీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరవేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చుకొని తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫసల్‌బీమా యోజనను ప్రవేశ పెడితే ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చేందుకు సైనికుడిలా పని చేయాలని కోరారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి తిరుగులేదన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు చల్ల రాంరెడ్డి, రెవెల్లి మహేష్, నాయకులు చల్ల భాస్కర్‌రెడ్డి, గోనె పోచిరెడ్డి, జాడి పోచన్న, రాపర్తి వెంకటేశ్వర్, పొన్నం లస్మాగౌడ్, తిరుపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

30న జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

మంచిర్యాల క్రైం: జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను ఈ నెల 30న బాలుర మైదానంలో నిర్వహించనున్నామని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రేని రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనాలని, ఈ పోటీల్లో అండర్ - 14, 17బాల బాలికలకు ఎంపిక పోటీలు స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్‌కు ఉదయం 10 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 9440765485, 9030804811లకు సంప్రదించాలని తెలిపారు.

రేపు స్విమ్మింగ్ ఎంపిక పోటీలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్విమ్మింగ్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రేని రాజయ్య తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలని, అండర్ -14, 17 విభాగాలలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

● ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న



సమావేశంలో మాట్లాడుతున్న జాడి రాజన్న

జన్నారం: సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల బతుకులు మారుతాయని ఆశించిన ఉద్యోగులకు గడ్డుకాలమే ఏర్పడిందన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విద్రోహ దిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఎన్నో రకాలుగా ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం పరిష్కారం దిశగా పని చేయడంలేదని అన్నారు. అందుకోసమే తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఏర్పడిందని, సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2004, సెప్టెంబర్ 1న పాత విధానాన్ని రద్దు చేసి సీపీఎస్ విధానాన్ని 653, 654, 655 జీఓలను విడుదల చేసిందని, అందుకే సెప్టెంబర్ 1ని ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్రోహ దినంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జాతీయ పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు అంగీకారం తెలుపుతూ పీఎఫ్‌ఆర్‌డీఏ ఒప్పంద పత్రంపై సంతకాలు చేసిందన్నారు. ఇటీవల చనిపోయిన, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల ఉద్యోగుల కుటుంబాలకు కనీసం గ్రాట్యూటీ, పీఎఫ్, కుటుంబ పెన్షన్ అందక ఇబ్బందులు పడుతూ గౌరవప్రదమైన జీవితాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జెల్లపెల్లి బాపు, టీఎస్‌సీపీఎస్‌టీఏ సాహిత్య కార్యదర్శి సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ టీఏ రాష్ట్ర కార్యదర్శి ఇందన్‌పల్లి రాజలింగు, రాష్ట్ర నాయకులు బుక్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

యువత భవితకు పోలీసుల కృషి

❖ విద్యార్థులకు అవగాహన సదస్సులు ❖ యువతలో మార్పు తీసుకువచ్చేందుకు వినూత్న ప్రక్రియకు శ్రీకారం ❖ మహిళలకు షీ టీంల అండ



పట్టణ పోలీస్ స్టేషన్ ఇదే..

నిర్మల్ కల్చరల్: యువతలో మార్పు తీసుకురావడంతో పాటు అన్ని విషయాల్లో వారికి అవగాహన కల్పించి.. వారు సన్మార్గంలో పయనించే దిశగా పోలీసు శాఖ వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, మహిళలను ఎంచుకుని నిర్మల్ జిల్లా కేంద్ర పోలీసు శాఖ ఇటీవల వారిలో చైతన్యం కల్పిస్తోంది. డీఎస్పీ మనోహార్ రెడ్డి పర్యవేక్షణలో సీఐలు జాన్‌దివాకర్, జీవన్‌రెడ్డి తమ సహచర ఎస్‌ఐలతో కలిసి మొదట కళాశాలల్లోని విద్యార్థులకు వారు ఎదుర్కొనే సమస్యలు గుర్తించి వాటి పరిష్కారదిశగా విద్యార్థినీ, విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు. సోషల్ మీడియా ఉపయోగా లతో పాటు వాటివల్ల కలిగే నష్టాలు తెలియజేసి వాటి బారిన పడకుండా జాగ్రత్తలు వివరిస్తూ చైతన్యపరుస్తున్నారు.



ఈవ్ టీజింగ్ చేయవద్దని విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న సీఐ (ఫైల్)



గ్రామ రక్షణ దళాలకు ఐడీ కార్డులను అందిస్తున్న సీఐ జాన్ దివాకర్ (ఫైల్)

● కళాశాలల్లో షీ టీంలపై అవగాహన

అసలు షీ టీంలు అంటే ఎంతమందికి తెలుసు. ఇప్పటికీ వీటిపై చదువుకున్న వారికి సరైన అవగాహన లేకపోవడంతో ఎన్నోఅనర్థాలకు గురవుతున్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థునులు మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం షీ టీంలను ఏర్పాటు చేసింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షీ టీం పోలీసులు మహిళల రక్షణకు అండగా ఉంటాయంటూ పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపదసమయంలో పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్స్ విని యోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ఈవ్ టీజర్స్, పోకిరీలు, రోడ్ రోమియోస్ నుంచి వేధింపులు ప డకుండా ఉండేలా భయపడకుండా షీ టీమ్స్ పోలీసుల సహాయం పొందాలని ఏ సమయంలోనైనా తాము సిద్ధంగా ఉంటామన్న దీమా కల్పిస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలు బస్‌స్టాండ్, సినిమా థియేటర్లతో పాటు పలు ప్రాంతాల్లో షీ టీంలు పర్యటిస్తూ పోకిరీల పని పడుతున్నాయి.

● ఈవ్ టీచర్లకు కౌన్సెలింగ్

రద్దీ ప్రాంతాల్లో, బస్‌స్టాండ్, థియేటర్ ప్రాంతాల్లో అమ్మాయిలను వేదింపులకు గురిచేసే యువతను నిఘా వేసి పట్టుకుని వారికి కౌన్సిలంగ్ నిర్వహిస్తున్నారు. సీఐ జాన్ దివాకర్ ఈ మేరకు ఈవ్ టీజర్ల తల్లితండ్రుల సమక్షంలో హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహస్తున్నారు. వారితో ప్రతిజ్ఞ చేయించి భవిష్యత్ తీవ్ర పరిణామాలలు తెలియజేస్తూ వారిలో మార్పును ఆకాంక్షిస్తున్నారు.

● డ్రగ్స్, మద్యపానంపై అవగాహన

విద్యార్థులు మాదక ద్రవ్యాలు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని వారికి అవగాహన కల్పించడం మరో ముందడుగు. ఇందుకోసం స్థానిక కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రుల కలలు నెరవేర్చి ఉన్నత స్థాయికి చేరాలంటే వ్యసనాలకు దూరంగా ఉండాలని హితబోధ చేస్తున్నారు. మద్యపానం, పొగత్రాగడం, గంజాయి వినియోగం మంచిదికాదని ఆరోగ్యాలు కొల్లగొట్టే చెడు అలవాట్లకు బానిసలు కారాదని చదువుపై ద్యాస పెంచాలని పలు కళాశాలల్లో విద్యార్థులకు సానుకూల మార్పు సాధ్యమని వివరిస్తూ మానసిక ధైర్యం పెంపొందిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చైతన్యపరుస్తున్నారు.

● వ్యసనాలపై యువతలో చైతన్యం : జీవన్ రెడ్డి, రూరల్ సీఐ



వ్యసనాలపై విద్యార్థులతో పాటు యువతను చైతన్యం చేస్నున్నాం. మాదక ద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్‌నింబధనలు ఉల్లంఘించడంతో పాటు పలు అంశాలపై పాఠశాల కళాశాల విద్యార్థులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. దేశంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడంతో పాటు సమాజసేవలో భాగస్వాములు కావాలి. నిర్మల్ రూరల్ ఏరియాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కర్తవ్యం నిర్వహించేలా యువతకు మార్గదర్శనం చేస్తున్నాం.

● యువతలో మార్పు కోసం కృషి : జాన్ దివాకర్, పట్టణ సీఐ



సమాజంలో యువత పాత్ర కీలకం వారిని చెడువైపు ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో నడిచేందుకు చేస్తున్న ప్రయత్నాలు వారిలో మార్పుతెస్తాయని ఆశిస్తున్నాం. విద్యార్థిని విద్యార్థులు, యువకులు, దేశాభివృద్ధిలో భాగస్వాములై వారిభవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. నిర్భయంగా మహిళలు సమాజంలో గౌరవంగా ఉండేందుకు అందరి సహకారం కావాలి పోలీసులు ప్రజలకు అండగా ఉండి శాంతి భద్రతలు కల్పించడం కాపాడటం మాబాధ్యత, స్నేహంగా ఉంటాం, చైతన్య పరుస్తాం.

ఘనంగా కాలబైరవ స్వామి ఉత్సవాలు

నిర్మల్ టౌన్: భావసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో కాలభైరవ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తీస్‌ఘడ్ సమీపంలోని కాలభైరవ ఆలయానికి సంఘ సభ్యులు డప్పు వాయిధ్యాలతో సంప్రదాయబద్ధంగా బయల్దేరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపు, వినాయక చతుర్థి పర్వదినం తరువాత మూడో రోజైనా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో నిర్మల్ పట్టణం నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు దాంజేవార్ శ్రీనివాస్, అధ్యక్షుడు పెండేకర్ సురేష్, కోశాధికారి ముథోల్‌కర్ రమేష్, ఉపాధ్యక్షుడు అంబేకర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



కాలబైరవుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్తు మోటర్లకు ఆటోమెటిక్ మోబైల్ కంట్రోలర్

● సింగాపూర్ రైతుకు ఉచితంగా అందజేత

ఖానాపూర్ రూరల్: వ్యవసాయానికి సాగునీరందించే విద్యుత్తు మోటార్‌కు మోబైల్ మోటర్ కంట్రోలర్‌ను హెల్పింగ్ హార్టు సంస్థ ఆధ్వర్యంలో రైతుకు ఉచితంగా అందజేశారు. ఖానాపూర్ మండలంలోని సంగాపూర్ గ్రామానికి చెందిన రైతు తొడసం సురేశ్‌కు హైదరాబాద్ నుండి వచ్చిన రమ్య హెల్పింగ్ హార్ట్ సేవా సంస్థ నిర్వాహకులు ఆదివారం అందజేసారు. స్థానికులు ప్లాస్టిక్ వస్తువులు నిషేధించి మోదుగా ఇస్తార్లను ఉపయోగించటంతో స్పందించి, రైతులకు ఏదైనా సహాయం చేయలనే ఉద్దేశంతో మోబైల్ కంట్రోలర్ అందజేసినట్లు సర్పంచ్ లక్ష్మీలింగన్న తెలిపారు. దీని ద్వారా విద్యుత్తు మోటర్ వద్ద ఈ సిస్టంను బిగించి, ఫోన్‌కు కనెక్టు చేస్తే సరిపోతుందని, ఎక్కడ ఉన్న మోబైల్ సెల్‌ఫోన్ ద్వారా మోటర్‌ను ఆన్ చేస్తే తోటకు నీరు పారుతుందని, దీని విలువ రూ.7 వేలు ఉంటుందని తెలిపారు. రైతుకు సమయంతో పాటు నీటి వృధా కాకుండా అరికట్టవచ్చని, ఎన్నో విధాలుగా ఉపయోగం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పిట్ల శ్రీనివాస్, స్థానికులు మాదవ్, రైతులు పాల్గొన్నారు.



మోబైల్ కంట్రోలర్ పరికరాన్ని రైతుకు అందిస్తున్న దృశ్యం

ఏరియా ఆసుపత్రిలో పెరుగుతున్న

రసాయన మందు పిచికారీ అస్వస్థత బాధితులు

● రెండు రోజుల వ్యవధిలో 20మందికి పైగా చేరిక

భైంసా: డివిజన్ పరిధిలో పంటలను ఆశించిన వివిధ తెగుళ్ల నివారణకు గాను రసాయన మందుల పిచికారీ చర్యలను చేపడుతున్న రైతులు, వ్యవసాయ కూలీలు అవగాహన లోపంతో అస్వస్థత చెందుతున్నారు. పిచికారీ నిర్వాహణ ప్రక్రియలో జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం మూలంగా వారు రసాయన మందు ప్రభావానికి లోనై ఆసుపత్రి పాలవుతున్నారు. వారం రోజులుగా ఇక్కడి ప్రాంతంలో వర్షాలు జోరుగా కురుస్తుండటంతో వివిధ పంటలు తెగుళ్ల బారిన పడ్డాయి. ఈ క్రమంలో వాటి నివారణ చర్యలను రైతాంగం వేగిరవంతం చేసింది. ఇందులో భాగంగానే తెగుళ్ల సోకిన పంటలకు రసాయన మందుల పిచికారీని ముమ్మరం చేశారు. అయితే ఈ ప్రక్రియ నిర్వాహణలో రైతులు, వ్యవసాయ కూలీలు ముందు జాగ్రత్తలు పాటించడం లేదు. కనీసం ముక్కుకు, ముఖానికి గుడ్డ సైతం కట్టుకోకుండా పిచికారి చేపడుతున్నారు. అయితే రసాయన మందుల గాఢత అధికంగా ఉండటంతో వారు ప్రభావానికి లోనై అస్వస్థత చెం దుతున్నారు. రెండు రోజుల వ్యవధిలో భైంసా ఏరియా ఆసుపత్రిలో రసాయన మందులు పిచికారీ చేస్తూ అస్వస్థత చెందిన వారు 20 మందికి పైగా చేరారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పకుండానే తెలిసిపోతుంది. అయితే, శనివారం 15 మందికి పైగా బాధితులు ఆసుపత్రిలో చేరగా.. ఆదివారం మధ్యాహ్నం వేళలో కుభీర్ మండలంలోని చొండి గ్రామానికి చెందిన రాజు (30), ఆనందరావ్ (34), రతన్ (25),ముథోల్ మండలంలోని రువ్వి గ్రామానికి చెందిన రమేష్ (40)లతో పాటు పలువురు రసాయన మందుల ప్రభావంతో అస్వస్థత చెంది ఇక్కడి ఆసుపత్రిలో చేరారు. కాగా, వారిలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గానున్న కొంత మంది బాధితులు ఇక్కడి ప్రైవేట్ ఆసుపత్రులలో చేరి వైద్య సేవలు పొందుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయశాఖాధికారులు సంబంధిత విషయంలో రైతులకు అవగాహన కల్పించేందుకు గానూ వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఖానాపూర్ ఎమ్మెల్యేకు ఉమెన్స్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్స్ అవార్డు

ఖానాపూర్: ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌కు చెందిన వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్ బిల్డింగ్‌లో నిర్వహించిన సమావేశంలో ఉమెన్స్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్సు అవార్డుకు ఎమ్మెల్యే రేఖానాయక్‌ను ఎంపిక చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఈ అవార్డును అందజేశారు. గిరిజన ప్రాంతంలో ఉంటు గిరిజన సమస్యల పరిష్కారానికి రాజకీయ రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి వే ఫౌండేషన్ సంస్థ వారు తనకు ఈ అవార్డు అందజేశారని ఎమ్మెల్యే రేఖానాయక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు ఈ అవార్డు రావడం పట్ల ఖానాపూర్ టీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



ఎమ్మెల్యే రేఖానాయక్‌కు అవార్డు అందజేస్తున్న వే ఫౌండేషన్ నిర్వాహకులు

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ► ....
2. వియోనిగం ► ....
3. భాతంసుప్ర ► ....
4. చాపంయతి ► ....

చుక్కలు కలపండి



ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ ఆదర్శం

● నిరుపేద మహిళ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం
● ఈ నెల 30న గృహ ప్రవేశం

బెల్లంపల్లి టౌన్: సామాజిక మాధ్యమాలు కేవలం సరదా కోసమే కాదు, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచేందుకూ వేదికలా ఉపయోగపడుతున్నవి. ఫేస్‌బుక్‌లో స్నేహితులంతా కలిసి ఓ నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన తీరు, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నది. బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీకి చెందిన 'మైహార్ట్‌బీట్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సుదర్శన్, కల్పన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే బస్తీకి చెందిన పుష్ప అనే మహిళ, తన చిన్నకూతురుతో కలిసి పూరి గుడిసెలో అనేక సంవత్సరాలుగా బతుకుతున్నది. వర్షం వస్తే తడవడం తప్ప వేరే గత్యంతరం లేకుండా పోయింది. దీనిని గమనించిన సుదర్శన్, తాను ఇంటి నిర్మాణానికి సహకరిస్తానని అభయమిచ్చాడు. తన దగ్గర ఉన్న రూ. 26వేలతో నిర్మాణం ప్రారంభించాడు. మిగిలిన మొత్తం కోసం జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన రమేశ్ అనే తన ఫేస్‌బుక్ ఫ్రెండ్‌ని ఆశ్రయించాడు. ఆయన ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మధ్య ఈ విషయం చర్చకు పెట్టాడు. 20మంది మిత్రులంతా ఏకమై, రూ.లక్షా అరవైవేలు సేకరించి, పుష్ప ఖాతాలో జమ చేశారు. ఆమొత్తంతో పుష్ప ఇల్లు దాదాపు 98 శాతం పూర్తి కాగా, మరో 2 శాతం పనులు మిగిలి ఉన్నాయి. ఈ నెల 30న గృహప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం చేసిన సుదర్శన్ దంపతులు, రమేశ్‌కు పుష్ప కృతజ్ఞతలు తెలిపింది.



ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ సహకారంతో నిర్మించిన ఇల్లు

వారి సహాయం మరువలేను
- నక్కపట్ల పుష్ప



నాకు ముందూ వెనుకా ఎవరులేరు. కూలి పనిచేసుకుంటూ మా చెల్లె కూతురిని పోషిస్తున్నాను. ఇల్లు కట్టుకోలేని దయనీయ స్థితిలో గుడిసెలో నివసిస్తున్నాను. మైహార్ట్‌బీట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుదర్శన్ కల్పన దంపతులు, ఫేస్‌బుక్ స్నేహితుల ద్వారా రూ. 1.60 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చారు. వారి రుణం జన్మలో తీర్చుకోలేను.

ఇప్పటికి ఏడుగురు పేదలకు ఇండ్లు నిర్మించాం..
- రమేశ్



ఫేస్‌బుక్ ద్వారా స్నేహితులతో సంబంధాలు కొనసాగిస్తూ, వారి సాయంతో ఇప్పటివరకు ఏడుగురు నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చాం. 24 మందికి ఇతరత్రా ఆర్థిక సహాయం చేశాం. ఇటీవల బెల్లంపల్లికి చెందిన సుదర్శన్‌తో పరిచయం ఏర్పడి, నక్కపట్ల పుష్పకు ఆర్థిక సాయం అందజేశాం.మా స్నేహితుల సహకారం మరువలేనిది.

ఫేస్‌బుక్ స్నేహం వల్లే..
- సుదర్శన్, మైహార్ట్ బీట్ సేవా సంస్థ వ్యవస్థాపకులు



ఫేస్‌బుక్ స్నేహం వల్లే ఇది సాధ్యమైంది. జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన రమేశ్ సహకారంతో పుష్పకు రూ. 1.60 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చాం. సామాజిక మాధ్యమాలు చెడుకే కాదు, మంచికీ ఉపయోగపడతాయనేందుకు ఇదే ఉదాహరణ.



మొక్కుబడిగా నైతికవిద్య

● అటకెక్కిన వినూత్న కార్యక్రమాలు ● అలంకారప్రాయంగా నిజాయతీ పెట్టెలు

భైంసా : విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన వినూత్న కార్యక్రమాలు అటకెక్కుతున్నాయి. ప్రారంభంలో చక్కని ఫలితాలు కనిపించినా, అధికారులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల క్రమేణా కనుమరుగువుతున్నాయి. విద్యార్థుల్లో స్నేహభావం, నిజాయతీ పెంపొందించేందుకు చేపట్టిన తపాలా, నిజాయతీపెట్టెలు అలంకారప్రాయంగా దర్శనమిస్తుండగా, పొదుపును అలవర్చే సంచాయిక కొన్ని పాఠశాలలకే పరిమితమైంది.

నైతిక విలువలు పెంచడమే లక్ష్యంగా..

ముథోల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో 320కిపైగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ అధికారులు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలో బోధనోపకరణాలతో తరగతి గదులను ఆకర్షణీయగా తీర్చిదిద్దారు. వర్ణమాల, గుణింతాలు, నీతి సూక్తులను గోడలపై రాయించారు. విద్యార్థుల మధ్య స్నేహానికి తపాలా పెట్టెలు, నిజాయతీని అలవర్చేందుకు నిజాయతీ పెట్టెలు ఏర్పాటు చేశారు. పొదుపు గొప్పతనాన్ని నేర్పేలా సంచాయికను అమలు చేశారు. గ్రంథాలయాలను ఏర్పాటుచేసి, బాలసాహిత్యాన్ని విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.

నిర్లక్ష్యంతో నీరుగారిన లక్ష్యం..

- పొదుపు ఆవశ్యకతను తెలియజేసే సంచాయిక కొన్ని పాఠశాలల్లోనే మొక్కుబడిగా సాగుతున్నది.
- విద్యార్థుల పేరిట తపాలా కార్యాలయాల్లో ఖాతాలు తెరిచి వారు దాచుకున్న సొమ్మును జమచేసిన ఉపాధ్యాయులు, తర్వాత మరచిపోవడంతో సంచాయిక అటకెక్కింది.
- ప్రతిరోజూ తరగతి గదిలో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయులు బోధించిన తీరు, మధ్యాహ్న భోజన పథకం పరిస్థితి.. తదితర అంశాలపై విద్యార్థులు ఉత్తరాల రూపంలో అందరి దృష్టికి తెచ్చేందుకు ఏర్పాటుచేసిన తపాలా పెట్టెలను తెరిచే నాథుడే లేకుండా పోయాడు. దీంతో పలు చోట్ల లేఖలు రాసినా స్పందన లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



భైంసా➤ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నిజాయితీ పెట్టె

- పాఠశాలల్లో దొరికిన వస్తువులను పోగొట్టుకున్న వారికి సులభంగా అందించేందుకు నిజాయతీ పెట్టెలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటి జాడ లేకుండా పోయింది. పరిశుభ్రత, ఆరోగ్యంలాంటి అంశాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన బాల సంఘాలు కనుమరుగయ్యాయి.


పకడ్బందీగా అమలు చేయాలి
- సి. శంకర్, అధ్యక్షులు, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు, భైంసా



నైతిక విలువలకు పాఠశాల దశలోనే పునాదులు పడాలి. తోటివారితో స్నేహపూర్వకంగా మెలగడం, పెద్దలను గౌరవించడం, పొదుపు, నీతి నిజాయతీ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి. ఈ దిశగా ఉపాధ్యా యులు కృషి చేయాలి. విద్యాధికారులు ప్రారంభించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలి.

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM	Cinemax అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55	ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00	Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00	Cinemax శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50	ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30	MULTIPLEX ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10	Cinépolis 10.30,1.30,4.30,7.20,10.30	ASIAN CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45	ASIAN SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00	Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10	ASIAN 9.50,1.15,4.05,7.15,10.45	ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00	Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10	ASIAN 10.00,1.25,4.10,7.00,10.30	GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00	TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45	ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35	SVC ప్రతిమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
INOX 10.05,1.45,3.35,6.10,9.50	Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35		ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్
	దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00	ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15	

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INIARA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్

KFC



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX KVK ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సీతారామా - మణుగూరు
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
వెంకటేశ్వర - నల్గొండ
రంగా 70 ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కెజెఆర్ ఎ/సి భువనగిరి
విమల్ ఎ/సి - సిరిసిల్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
మహేశ్వరి - నారాయణ్‌పేట్
కళాంజలి ఎ/సి - ఇల్లందు



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
Cinemas AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX KVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్
అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
లక్ష్మి - మహబూబాబాద్



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	- కొంపల్లి 1.50,7.40PM	ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మికళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	**ఆదిలాబాద్**
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	సీతారామ ఎ/సి- సిద్దిపేట
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	మోహన్ -జహీరాబాద్
		తిరుమల - సూర్యాపేట్	**రంగారెడ్డి**
		వసుంధర - భువనగిరి	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

మూసాపేట్ 11.00,2.30,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swagath కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN షా షహెన్‌షా - చింతల్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

స్వచ్ఛ పక్వాడపై కరపత్రాల పంపిణీ

భూపాలపల్లిటౌన్: భూపాలపల్లిలోని పలు కాలనీల్లో ఆదివారం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛపక్వాడ కార్యక్రమంపై అవగాహన కల్పించడానికి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో అధికార ప్రతినిధి డాక్టర్ రాజేంద్రకుమార్ సేవాసమితి కార్యదర్శి పుష్పలత, సీతామహాలక్ష్మి, స్కౌట్స్ అండ్ గైడ్స్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మెరుగైన వేతన ఒప్పందం జరగకపోతే సమ్మె'

శ్రీరాంపూర్: ఈ నెల 31 మెరుగైన వేతన ఒప్పందం జరుగకపోతే జాతీయ సంఘాలు సమ్మె చేస్తాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-1గని జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి టీబీజీకేఎస్ తొత్తుగా మారి కార్మికుల హక్కులను తాకట్టు పెట్టిందని విమర్శించారు. కార్మికులపై అధిక పనిభారం, ఉక్కుపాదం మోపుతూ చార్జిషీట్లు, సస్పెండ్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాల కోసం జాతీయ సంఘాలు సమ్మెకు పిలుపునిస్తే టీబీజీకేఎస్ నాయకులు యాజమాన్యానికి తొత్తుగా మారి సమ్మెను విచ్ఛిన్నం చేసి కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం లాభాల నుంచి 30 శాతం వెంటనే కార్మికులకు చెల్లించాలన్నారు. అనంతరం టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ యూనియన్ల నుంచి 100 మంది కార్మికులు ఏఐటీయూసీలో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ-1గని ఏఐటీయూసీ ఫిట్ కమిటిని ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా దాడి రాజయ్య, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా గాజుల యాదగిరి, సహాయ కార్యదర్శిగా దాసారపు రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కార్యదర్శులు బాజీసైదా, కలవేన కుమారస్వామి, ఏరియా కార్యదర్శి కొమురయ్య, వేణుమాధవ్, రాజయ్య, యాదగిరి, పరుశురాములు, రామస్వామి, రాయలింగుపాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

యైటింక్లయిన్‌కాలనీ: బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి వివిధ కాంట్రాక్టు కార్మిక సంఘాలు కలసి జాతీయ స్థాయిలో జేఏసీగా ఏర్పడి పోరాటం చేయనున్నట్టు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా లక్షమంది, సింగరేణిలో 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు బొగ్గు పరిశ్రమల్లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. వారికి నేషనల్ కోల్‌వేజ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు వేజ్‌బోర్డు నిరయం ప్రకారం వేతనాలు అమలవుతు న్నాయని, కాంట్రాక్టు కార్మికులను ఎన్‌సీడబ్ల్యూఏగా పరిగణిస్తూ వేతనాలు అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని సీతారామయ్య పేర్కొన్నారు. గతనెల 30న కోల్‌కత్తాలో జరిగిన సమావేశంలో జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ కోల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏర్పడిందని, ఇక మీదట ఈజేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్టు సీతారామయ్య తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో వెంకన్న, నరేష్, రమేష్, అశోక్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, వాసుదేవరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

'వారసత్వ హామీని విస్మరించిన టీబీజీకేఎస్'



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నేత రాజేందర్

భూపాలపల్లిటౌన్: కార్మికుల ఆగ్రహానికి గురవుతామని భావించిన టీబీజీకేఎస్ నాయకత్వం ఆదివారం జరిగే సమావేశాన్ని రద్దు చేసుకుందని ఐఎన్‌టీయూసీ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ విమర్శించారు. ఆదివారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2012లో 72 డిమాండ్లతో ముందుకు వచ్చిన టీబీ జీకేఎస్ నాయకత్వం ఎన్నికల్లో గెలిచాక ఎందుకు ప్రధాన సమ స్యలు పరిష్కారం చేయలేదని ప్రశ్నించారు. పైగా మొదటి సంతకం వారసత్వ ఉద్యోగాలపైనే అని గట్టిగా చెప్పిన టీబీజీకేఎస్ సంఘం నేతలు ఎందుకు అమలు చేయించడం లేదని ప్రశ్నించారు. లాభాల్లో వాటా 25శాతం ఇప్పిస్తామని చెప్పిన రాజిరెడ్డి, కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా టీబీజీకేఎస్‌లో చేరుతున్నా అని ప్రగల్భాలు పలికిన వెంకట్రావు సమస్యలు పరిష్కారం చేశాకే కార్మికుల ముందుకు రావాలని సవాల్ చేశారు. లేకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి, నాయకులు గౌరిపతిశర్మ, బుచ్చయ్య, ఐలుమల్లు, సమ్మిరెడ్డి, శంకర్, హుస్సేన్, మధూకర్‌రెడ్డి, గౌరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా...!

- సింగరేణి ఎన్నికలపై ఎంపీ కవిత సమీక్ష
- హాజరైన కోల్‌బెల్ట్ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- అంత సులువేంకాదని చెప్పిన నాయకులు

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను టీఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈనెల 21న ఎన్నికల ప్రకటన వెలువడిన వారంలోపే టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎంపీ కవిత రెండు సమీక్షలు నిర్వహించారు. నాలుగు రోజుల క్రితం టీబీజీకేఎస్ నాయకులతో పరిస్థితిని సమీక్షించిన కవిత ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ప్రాంత టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో రెండో విడత సమావేశం జరిపారు. సింగరేణి ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో విజయం సాధించాలని కవిత ప్రజాప్రతినిధులతో ప్రస్తావించినట్లు సమాచారం. సింగరేణిలో టీబీజీకేఎస్ పరిస్థితి ఏమిటని ఎంపీ కవిత అడిగిన ప్రశ్నకు కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధుల నుంచి మిశ్రమ స్పందన కనిపించింది.

వారసత్వ ఉద్యోగాలు ప్రకటించిన సందర్భంలో ఉన్నంత సానుకూలత ఇప్పుడు సింగరేణిలో లేదనే విషయాన్ని పలువురు ప్రజాప్రతినిధులు స్పష్టం చేసినట్టు సమాచారం. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కార్మికుల ప్రయోజనాలను ప్రకటించడంపై సాధ్యాసాధ్యాలను కూడా ఈ సమావేశంలో చర్చించారు. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చి ఉంటే బాగుండేది అనే అభిప్రాయం పట్ల ఎంపీ కవిత సీరియస్ అయినట్టు సమాచారం. వారసత్వ ఉద్యోగాలు ప్రభుత్వం ప్రకటించిన తర్వాత న్యాయపరమైన చిక్కులు వస్తే మనమేం చేస్తామని కవిత ప్రశ్నించినట్టు తెలిసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశం మాత్రమే చర్చకు వచ్చినట్టు సమాచారం. కార్మికసంఘంతో, ప్రభుత్వంతో ఒప్పందం జరుగకుండా యాజమాన్యం పక్షాన కార్మికులకు ప్రయోజనాలు చేకూరే అంశాలను ఎన్నికలలోపే ప్రకటింప చేయాలని, ఆ ప్రయోజనాల వల్ల కలిగే కార్మికుల సంతృప్తిని ఓట్లుగా మలుచుకోవాలనే వ్యూహాన్ని సమావేశం సమర్థించినట్టు తెలిసింది. ఇందులో ప్రధానంగా లాభాల వాటాను పెంచి ప్రకటించడం, దసరా, దీపావళి బోనస్‌లను పెంచడం, ప్రమోషన్లు కల్పించడం, బదిలీ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయడం, మెడికల్ బోర్డును సమావేశ పరచడం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కేసీఆర్‌తోనే సింగరేణి అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని కార్మికులకు అర్థమయ్యేలా చెప్పాలని కవిత సూచించారు. మూడేళ్లలో కార్మికులకు టీబీజీకేఎస్, ప్రభుత్వం, యాజమాన్యం ద్వారా జరిగిన ప్రయోజనాలన్నింటిని కార్మికుల ముందు ఏకరువు పెట్టాలని కవిత ప్రజా ప్రతినిధులకు ప్రబోధించారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు, సింగరేణి సంస్థకు గతంలో చేసిన నష్టాన్ని ప్రచారంలో ప్రస్తావించాలని సూచించారు.

ఎన్నికలు జరిగే వరకు వారం రోజులకోసారి సమష్టిగా పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లాలని ఆమె పేర్కొన్నట్టు తెలిసింది. మూడు గంటల పాటు కొనసాగిన ఈ సమావేశానికి పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, ఆదిలాబాద్ ఎంపీ నగేష్, వరంగల్ ఎంపీ సీతారాంనాయక్, మహబూబ్‌బాద్ ఎంపీతో పాటు రాష్ట్ర ప్రభుత్వసలహాదారు వివేక్, ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావు, పుట్ట మధు, జలగం వెంకట్రావ్, పాశం కనకయ్య, వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు పురాణం సతీష్, భానుప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు వెంకట్రావ్, కే మల్లయ్య, మిర్యాల రాజిరెడ్డి, కనకరాజు తదితరులు హాజరయ్యారు.

టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

మందమర్రి: టీబీజీకేఎస్‌కు గుర్తింపుసంఘం ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో టీబీజీకేఎస్‌కు చెందిన బొంతు ప్రసాద్, కంది శ్రీనివాస్, ఆవుల రాజయ్య, కే చంద్రమౌళి, ఎన్ నాగేశ్వర్‌రావు తదితరులు ఏఐటీయూసీలో చేరారు. వీరందరికి యూనియన్ కండువాలు కప్పి సీతారామయ్య సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది తమ యూనియన్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.



ఏఐటీయూసీలో చేరిన నాయకులకు కండువా కప్పుతున్న సీతారామయ్య

కార్మికులకు టీబీజీకేఎస్ ఒరగపెట్టింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. కార్మికులకు సంబంధించిన ప్రధాన డిమాండ్‌ల సాధన కోసం తమ యూనియన్ రాజీలేని పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగహక్కుతో పాటు ఇతర డిమాండ్ల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమని కార్మికులు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు ప్రధాన హక్కుల సాధనకు తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో తప్పకుండా తమ యూనియన్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు పీ బానుదాస్, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, అన్ని గనుల డిపార్టుమెంట్‌ల ఫిట్ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

'కార్మికుల హక్కుల పరిరక్షణ హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యం'

యైటింక్లయిన్ కాలనీ: హెచ్‌ఎంఎస్‌తోనే కార్మికుల హక్కుల పరిరక్షణ సాధ్యమని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఓసీపీ-3 కృషిభవన్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపుసంఘంగా హెచ్‌ఎంఎస్‌నే గెలిపించాలన్నారు. యాజమన్యం ఎత్తుగడలను ఎదుర్కొనగల సామర్థ్యం తమకు మాత్రమే ఉన్నదన్నారు. టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే అన్‌ఫిట్ ఆపరేటర్లను డీప్రమోట్ చేసినా పట్టించుకోలేదన్నారు. జేబీసీసీఐ సమావేశాల్లో కార్మికులందరికీ న్యాయం జరిగే ఒప్పందాన్ని తీసుకొస్తామన్నారు. ఆపరేటర్లకు 2లక్షలు, డిసిగ్నేషన్‌ల వారికి 80వేల వరకు ఏరియర్స్ ఇప్పిస్తామని రియాజ్ పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించే ఒప్పందం కుదిరిందన్నారు. టీబీజీకేఎస్‌లో అంతర్గత తగాదాలతో జేసీసీ సమావేశాలను సైతం నిర్వహించక అనేక సమస్యలు పెండింగ్ పడ్డాయని ఆయన ఆరోపించారు. టీబీజీకేఎస్ గ్రూప్ తగాదాలను చక్కదిద్దలేని ప్రజాప్రతినిధులు గనుల మీదకు వస్తే ప్రశ్నించాలని సూచించారు. ప్రాతినిధ్య సంఘంగా ఆర్జీ-1,2 కార్మికులకు పూర్తి న్యాయం చేశామన్నారు. గుర్తింపు సంఘంగా హెచ్‌ఎంఎస్‌ను గెలిపిస్తే సింగరేణిని ప్రవేట్‌పరం కాకుండా



ఓసీపీ-3 గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈగేట్‌మీటింగ్‌లో దశరథం, వీరస్వామి, ప్రతాప్‌రావు, రామయ్య, తిరుపతి, సోమయాజు లు, సత్యనారాయణరెడ్డి, ఆరిఫ్ తదితరులు లు పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ హయాంలో కార్మికులకు నష్టం'

మందమర్రి రూరల్: సింగరేణిలో మూడుస్లార్లు గెలిచిన ఏఐటీయూసీ కార్మికులకు చేసింది ఏమీ లేదని వారి హయాంలోనే కార్మికులు నష్టపోయారని హెచ్‌ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్‌అహ్మద్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ హయాంలో గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో సుమారు 22వేల మంది కార్మికులను బయటకు పంపారని ఆరోపించారు. బొగ్గుబావులు మూత పడుతున్నా పట్టించుకోలేదన్నారు. ట్రేడ్స్‌మెన్ హెల్పర్ల కోసం 33 రోజులు సమ్మె చేస్తే యాజమాన్యంతో కుమ్మక్కైన ఏఐటీయూసీ నాయకులు ఆ సమ్మెను నీరు గార్చారన్నారు. రాబోయే గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ పొత్తు పెట్టుకొని కార్మికులను మోసం చేయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. వారి పట్ల కార్మికులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

కోల్‌కట్టర్ కార్మికులకు పాత పద్ధతిలోనే టార్గెట్‌తో సంబంధం లేకుండా ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఎంఎస్ ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని, గుర్తింపు ఎన్నికల్లో ఆదరించాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ భోనల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ జీవన్‌జోయెల్, బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సుద ర్శన్, లక్ష్మణ్, నారాయణ, చంద్రమోహన్, మైనొద్దీన్, పాషా, సంపత్, రాజనర్సు, శ్రీకాంత్, రాజ నర్సు, మల్లేష్‌,కుమార్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నీ వ(మ)ట్టి మాటలే!



శ్రీ ఆదిత్యా రెసిడెన్సీ కాలేజీ రోడ్‌లో మట్టి గణేశుడికి మొక్కుతున్న చిన్నారులు



ఐబీ వద్ద మట్టి గణేశుడికి నమస్కరిస్తున్న స్థానికులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ద్వారా పర్యావరణ కాలుష్యం సహా అనేక అనర్థాలు తలెత్తుతున్నందున మట్టి వినాయకులనే ఏర్పాటుచేయాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ఎంత ప్రచారం చేసినా గణపయ్య భక్తులు, భజనమండళ్లు, ఉత్సవ కమిటీలు పట్టించుకోలేదు. 'ఆంధ్రజ్యోతి' మంచిర్యాల మొత్తం గాలించగా సామూహిక పూజల కోసం ఏర్పాటుచేసిన మట్టివిగ్రహాలు కేవలం రెండుమాత్రమే దర్శనమిచ్చాయి. ఆ ఫొటోలే ఇవ్వి..

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మంచిర్యాల

మబ్బే కమ్మేసిందిలే..!



కాగజ్‌నగర్-ఆసిఫాబాద్ వెళ్లే ప్రధాన రహదారి

కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్మేసింది. దీంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. పూర్తి స్థాయిలో కారు చీకట్లు కమ్మెటట్లు మబ్బులు వచ్చాయి. - కాగజ్‌నగర్

గణనాథునికి 108 రకాల నైవేద్యాలు

● ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

కాగజ్‌నగర్ టౌన్ : కాగజ్‌నగర్ పట్టణంనౌగాం బస్తీలోని గణేశ్ మండలి నిర్వాహకులు ఆదివారం 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. మండలి ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా గణనాథుడి విగ్రహాన్ని వార్డులో ప్రతిష్ఠిస్తున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ కమిటీ ఆధ్వర్యంలో 108 రకాలతో కూడిన నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



గణేశునికి సమర్పించిన 108 రకాల నైవేద్యాలు

ఆశాజనకంగా వర్షాలు

● ఎల్లంపల్లిలోకి వరద నీరు



కళకళలాడుతున్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్



నీటి మునిగిన గూడెం పాత వంతెన

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : జిల్లాలో రెండురోజులుగా వర్షాలు ఆశాజనకంగా కురుస్తున్నాయి. ఆదివారం జిల్లాలో సగటున 11.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జన్నారంలో అత్యధికంగా 43.2మిల్లీమీటర్లు, దండేపల్లిలో 4.6, లక్సెట్టిపేటలో 4.8, మంచిర్యాలలో 3.4, జైపూర్‌లో 2, చెన్నూర్‌లో 32.2, కోటపల్లిలో 28.6, భీమినిలో 0.8, కాసిపేటలో 22.2, నెన్నెలలో 12.4, వేమనపల్లిలో 1.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మందమర్రి, తాండూర్, భీమారం, నస్పూర్, కన్నెపల్లి తదితర మండలాల్లో చినుకుపడలేదు. ఆగస్టు 27 నాటికి సాధారణ వర్షపాతం 796 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు కేవలం 503.4 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. మొత్తంగా 37 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం నమోదైంది.

● ఎల్లంపల్లిలో పెరుగుతున్న నీటిమట్టం

ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చిచేరుతున్నది. దీని నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ఆదివారం తెల్లవారుజాము వరకు 13.80 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.